క్లుప్తంగా

టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కెనరా బ్యాంకు రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఎం.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18–45 సంవత్సరాల మధ్య వయస్సుగల గ్రామీణ ప్రాంత మహిళలకు 30 రోజులపాటు శిక్షణ ఉంటుందని, ఈనెల 25వ తేది నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తిగల వారు ఇతర వివరాలకు 9440905478, 9985606866, 9440933028 నెంబరులో సంప్రదించాలన్నారు.

నిత్యావసరాల అందజేత



నిత్యావసర సరకులతో చిన్నారులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రతి ఒక్కరూ సమాజానికి తనవంతుగా సేవ చేయాలని సమారిటన్ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు భరత్ పిలుపునిచ్చారు. కడప నగరం ప్రకాష్ నగర్‌లోని జేఎస్‌టీఎస్ ఆర్గనైజేషన్‌కు భరత్ రూ.10 వేల విలువైన నిత్యావసర సరుకులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన సంపాదనలో కొంత మొత్తంతో పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశోక్, సంస్థకు చెందిన చిన్నారులు పాల్గొన్నారు.

రక్తదానం



రక్తదానం చేస్తున్న సిఖిందర్ హుస్సేన్

కడప ఎడ్యుకేషన్ : రక్తహీనతతో బాధపడుతున్న ఓ మహిళకు రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్. కడప నగరంలోని ఖలీల్ ఆసుపత్రి నందు రాయచోటికి చెందిన ప్రియదర్శిని రక్తహీనతతో బాధపడుతోంది. అమెకు అత్యవసరంగా ఎ+ పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించారు. దీంతో కడప ఖున్ కా రిష్త ట్రస్టు చైర్మెన్ యం.తారీఖ్ అలీ రక్తదాతల గ్రూపులో ఈ విషయం తెలియచేశారు. కడప మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ మహమ్మద్ సిఖిందర్ హుస్సేన్ స్పందించి స్వచ్ఛందంగా ఆసుపత్రికి వచ్చి ఎ+ పాజిటివ్ బ్లడ్‌ను దానం చేశారు. ఇందుకు ప్రియదర్శిని, ఆమె భర్త కృతజ్ఞతలు తెలిపారు.

మలేరియాను నిర్మూలిద్దాం

కడప రూరల్ : కలిసికట్టుగా మలేరియా నిర్మూలనకు కృషి చేద్దాం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియాపై పోరాటాన్ని ఉధృతం చేద్దాం అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని సబ్ యూనిట్స్ ఆఫీసర్స్ అందరూ విద్యార్థులకు మలేరియా వ్యాధిపై చిత్రలేఖనం, ఉపన్యాసం, మౌఖిక పరీక్షలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డీఐఓ డాక్టర్ ఉమామహేశ్వరకుమార్, జిల్లా మలేరియా అధికారి మనోరమ పాల్గొన్నారు.

భాష్యం విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం ప్రతినిధులు



సుధ దాత్రీశ్వరి, 591

కడప ఎడ్యుకేషన్ : కడప నగరం ఐటీఐ సర్కిల్‌లోని భాష్యం స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనాన్ని సృష్టించి వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు భాష్యం రాయలసీమ రీజినల్ ఇన్‌చార్జి అనిల్, కడప జెడ్ఈఓ రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. సుధ దాత్రీశ్వరి 591, మనోహర్, సుహైల్‌లు 590 మార్కులను సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను భాష్యం విద్యా సంస్థల చైర్మెన్ రామకృష్ణ, వైస్ చైర్మెన్ హనుమంతు అభినందించారు.

భగవద్గీత శిక్షణ తరగతులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక లైటుపాళెం సెంటర్‌లోని కైవల్య సత్సంగ్ ఎంవీఎస్ ధ్యానకేంద్రంలో ఈ నెల 26 నుంచి మే 26 వరకు ఉచితంగా చిన్నారులకు భగవద్గీత శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మశ్రీ కైవల్య తీర్థ స్వామి ఆధ్వర్యంలో రోజూ ఉదయం 8 గంటల నుంచి 9 వరకు శిక్షణా తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. రెండవ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులు ఈ శిక్షణ పొందవచ్చని, శిక్షణ అనంతరం భగవద్గీత పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామన్నారు.

అట్టహాసంగా అంజద్‌బాషా నామినేషన్

- తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు
- డిప్యూటీ సీఎం నివాసం నుంచి భారీ ర్యాలీ



హారతులిస్తున్న మహిళలు



క్రేన్ల సాయంతో గజమాలలు వేస్తున్న దృశ్యం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప శాసన సభ అభ్యర్థిగా ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజద్‌బాషా నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. నామినేషన్ సందర్భంగా అంజద్‌బాషా నివాసం నుంచి పొట్టి శ్రీరాములు సర్కిల్, వన్‌టౌన్ సర్కిల్ మీదుగా హెడ్ పోస్టాఫీసు వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే అంజద్‌బాషా నివాసానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి రావడంతో అక్కడ కోలాహలం నెలకొంది. వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, జిల్లా అధ్యక్షుడు కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రారెడ్డి, ఆర్టీసీ ఛైర్మెన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డిలు డిప్యూటీ సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించి నామినేషన్‌కు బయలుదేరిన డిప్యూటీ సీఎం అంజద్‌బాషాకు మహిళలు హారతులిచ్చి అడుగడుగునా అద్భుత స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు క్రేన్ల సాయంతో భారీ గజమాలలు వేసి, పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు చేశారు. గుర్రాలపై వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు జెండాలు చేతబూని ఉత్సాహపరిచారు. పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో యువజన విభాగం నగర అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య ఆధ్వర్యంలో అంజద్‌బాషాతో పావురాళ్లు, బెలూన్లు ఎగురవేయించారు. అక్కడి నుంచి ఆయన వాహనం ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీ ఆద్యంతం డప్పు వాయిద్యాలు, కార్యకర్తల నృత్యాల నడుమ ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. వన్‌టౌన్ సర్కిల్‌లో వాహనం దిగిన అంజద్‌బాషాను కార్యకర్తలంతా భుజాలపై ఎత్తుకోగా ఆయన ప్రజలకు అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబు, యానాదయ్య, హరీంద్రనాథ్, వైఎస్సార్‌సీపీ నాయకులు తుమ్మలకుంట శివశంకర్, హరినాథ్, అహమ్మద్‌బాషా, పి. జయచంద్రారెడ్డి, బీహెచ్ ఇలియాస్, డా.సొహైల్, బండి జకరయ్య, జి.గరుడాద్రి, సీహెచ్ వినోద్, ఆర్‌వీ రమణ, వేణుగోపాల్ నాయక్, ఏ. బాలక్రిష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, షఫీ, రామ్మోహన్‌రెడ్డి, పస్తం అంజి, మూలేసరస్వతి, రత్నకుమారి, పత్తిరాజేశ్వరి, టీపీ వెంకట సుబ్బమ్మ, మౌలాని, విజయకుమారి, మల్లీశ్వరి, జ్యోతి, వెంకట సుజిత తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీకి హాజరైన భారీ జనసందోహం



ర్యాలీలో నృత్యాలు చేస్తున్న పార్టీ కార్యకర్తలు

వైభవంగా విగ్రహ ప్రతిష్ట



ఆంజనేయస్వామి విగ్రహం

పోరుమామిళ్ల : పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నూతన ఆలయంలో గురువారం ఉదయం శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకలు వైభవంగా జరిగాయి. స్వామి శివరామానంద సరస్వతి ఈ ప్రతిష్టను నిర్వహించారు. 3 రోజులుగా పూజా కార్యక్రమాలు, హోమాలు, అభిషేకాలు చేశారు. ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఆయనను ఆలయ అధ్యక్షులు గాజులపల్లె శ్రీనివాసులు ఆహ్వానించారు. ఎమ్మెల్సీ వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు రాళ్లపల్లె నరసింహులు, సుబ్బారావు, రాజీవ్‌బాష, మస్తాన్ తదితరులు ఉన్నారు. ఆర్యవైశ్య సంఘ కమిటీ సభ్యులు పాల్గొని, భక్తులకు తీర్థప్రసాదాలు, మధ్యాహ్నం అన్నదాన వితరణ చేశారు.

గేమ్ యాప్ ప్రారంభం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఇండియన్ మైథాలజి ఆధారంగా రూపొందించిన ఎన్విరో గేమ్ యాప్‌ను రూపకర్త కాశీవరపు నరసింహాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇంజినీరింగ్ చదివానని, గేమ్ డిజైన్‌పై ఆసక్తితో ఈ గేమ్‌ను రూపొందించానని తెలిపారు. ప్లేస్టోర్‌లో ఈ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కవులు జింకా సుబ్రహ్మణ్యం, కాశీవరపు వెంకటసుబ్బయ్య, రామారావు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న ప్రసన్నలత

కడప కోటిరెడ్డిసర్కిల్ : గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ హెల్త్ ఎడ్యుకేటర్ ఆర్.ప్రసన్నలత సూచించారు. కడప నగరంలోని నాగరాజుపేట అంగన్వాడీ కేంద్రాలను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చిన్న పిల్లలకు ఇంటెన్సివ్ ఫైడ్ డయేరియల్ కంట్రోల్ పార్ట్‌నైట్ 0–5 సంవత్సరాలలోపు పిల్లలకు ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని, డయేరియా వల్ల నీళ్ల విరేచనాలు కలిగినపుడు ఓఆర్ఎస్ ఇవ్వడం ద్వారా డీ హైడ్రేషన్ నుంచి త్వరగా కోలుకుంటారన్నారు. ఓఆర్ఎస్‌తోపాటు జింక్ ఇవ్వడం ద్వారా రికవరీ అవుతారని సూచించారు. పుట్టిన పిల్లలకు తల్లిపాలు తాపించాలని, నీళ్ల విరేచనాలు అయినపుడు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యుడిని సంప్రదించాలన్నారు. పిల్లలను ఎక్కువగా ఎండలో ఆడుకునేందుకు వెళ్లనీయరాదన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కనుక పిల్లలు స్నేహితులతో ఆడుకునేందుకు వెళతారని, తల్లిదండ్రులు గమనించి పిల్లలు తగిన జాగ్రత్తలు పాటించేలా సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణా వైద్యులు నరసింహారెడ్డి, దీపిక, సూపర్‌వైజర్ సుబ్బరాయుడు, ఏఎన్ఎంలు లక్ష్మీదేవి, లలిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైవీయూ డిగ్రీ పరీక్షా కేంద్రాల తనిఖీ



పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న వైవీయూ వీసీ, రిజిస్ట్రార్

వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షా కేంద్రాలను వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య బుధవారం తనిఖీ చేశారు. వైవీయూ అనుబంధ డిగ్రీ కళాశాలల 1, 2, 4, 6 సెమిస్టర్ల విద్యార్థులకు ఈ నెల 20వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 57 కేంద్రాలలో 31,830 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. బుధవారం వీసీ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యలు ఖాజీపేటలోని సాహిత్య డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను తనిఖీ చేశారు. పరీక్షల్లో ఏ చిన్న లోటుపాట్లు జరిగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కడపలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, శ్రీహరి డిగ్రీ కళాశాల, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలను వైవీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి, హైపవర్ కమిటీ సభ్యులు ఆచార్య డి. విజయ రాఘవప్రసాద్, ప్రొద్దుటూరు, మైదుకూరులో పరీక్ష కేంద్రాలను, ఆచార్య మధుసూదన్ రెడ్డి, రాయచోటిలోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలు కట్టుదిట్టంగా జరుగుతున్నాయని సీఈ ఆచార్య ఈశ్వర్ రెడ్డి వెల్లడించారు.

సమాజ అభివృద్ధిలో పంచాయతీరాజ్ పాత్ర కీలకం



ఇంజనీర్లను సన్మానిస్తున్న ఇంటాక్ కన్వీనర్, సభ్యులు

కడప కల్చరల్ : సమాజంలో జరిగే పలు రకాల అభివృద్ధి పనుల్లో పంచాయతీరాజ్ ఇంజినీర్ల పాత్ర కీలకమని ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఇంటాక్ కార్యాలయంలో బుధవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీర్లు మరింత అంకితభావంతో పనిచేసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. అతిథులుగా హాజరైన పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామచంద్రారెడ్డి, డివిజనల్ ఇంజినీర్ మురళి, అసిస్టెంట్ ఇంజినీర్ వీరాంజనేయరెడ్డిలను ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కొండూరు జనార్దన రాజు, లయన్ వి.గౌరీశంకర్, ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, కల్లూరు బాలఎల్లారెడ్డి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, ముఖేశ్, డి.ఎస్.తాహిర్, కె.రాఘవేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏఎఫ్‌యూలో అనువర్తిత కళల వార్షిక ప్రదర్శన

ఏఎఫ్‌యూ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో గురువారం అనువర్తిత కళల వార్షిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు అప్లైడ్ ఆర్ట్స్ విభాగం సమన్వయకర్త శివయ్య తెలిపారు. ఈ ప్రదర్శనకు వీసీ ఆచార్య బి. ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి.సురేంద్రనాథ్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రదర్శన ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉమ్రా చేయడం అదృష్టమే

కడప కల్చరల్ : దేవుని కృప సంవృద్ధిగా ఉన్నప్పుడే ముస్లింల జీవితాలలో హజ్ తర్వాత అత్యంత పవిత్రమైనదిగా భావించే ఉమ్రా యాత్ర చేయగలుగుతారని ముస్లిం మత గురువు మౌలానా సయ్యద్ నిజాముద్దీన్ బుఖారి అన్నారు. కడప నగరానికి చెందిన పలువురు ముస్లింలు బుధవారం పవిత్ర ఉమ్రా యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన ఉమ్రా యాత్ర చేయడానికి ఎంతో అదృష్టం కలిగి ఉండాలన్నారు. ఆర్థికంగా శక్తి కలిగిన ప్రతి ముస్లింపై పవిత్రమైన హజ్, ఉమ్రా యాత్ర చేయాల్సి ఉంటుందన్నారు. ఉమ్రా యాత్రలో ప్రపంచ శాంతి, ప్రజల క్షేమం కోసం ప్రత్యేకంగా ప్రార్థిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్రా యాత్రికులు, పలువురు నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం



హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

కడప కల్చరల్ : గోవిందమాంబకు జై, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామికి జై, ఈశ్వరీమాతకు జై అని భక్తులు ప్రతిధ్వనించారు. 'స్వామీ.. మమ్మల్ని దీవించు' అంటూ వేడుకున్నారు. నగరంలోని బిల్టప్ దగ్గర ఉన్న హోమియోపతి కాలేజీ సమీపంలోని ఆచార్ల కాలనీలో శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఇక్కడ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఉదయం ప్రభాతసేవ, యాగశాల ప్రవేశం, కలశతీర్థం, గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ ప్రతిష్ట, ఆచార్యాధిరుత్విగరణం, మృత్సగ్రహణం, సర్వతోభద్రమండల, వాస్తు నవగ్రహ అష్టదిక్పాలక, యోగిని క్షేత్రపాల, మండల కలశస్థాపనలు, పూజలు, అగ్నిమథనం, హవనం, మహానైవేద్యం, తీర్థప్రసాద వితరణ తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మండలార్చనలు, హోమాలు, క్షీరాదివాసం, మహామంత్ర పుష్పం, కుష్మాండబలి తదితర పూజలు చేశారు. ఈ కార్యక్రమాలను బ్రహ్మంగారిమఠం మండలం కందిమల్లాయపల్లెకు చెందిన శతాధిక ప్రతిష్టాచార్యులు గోవిందస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించనున్నారు. శుక్రవారం గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, సిద్దిమూర్తి, మహాగణపతి, ఆదిత్యాది నవగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు జరుగును. ముఖ్య అతిథులుగా బ్రహ్మంగారిమఠానికి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం పూర్వపు మఠాధిపతులు జ్యేష్ఠ పుత్రుడు శ్రీ వెంకటాద్రిస్వామి, జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవిమఠం మఠాధిపతి శ్రీ వీరశివకుమారస్వామి, రైల్వేకోడూరు మండలం వెంకటరెడ్డిపల్లె గ్రామానికి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమ స్థాపకుడు శ్రీ శంకరానందగిరిస్వామి తదితరులు రానున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు



35వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్



వైఎస్ సమతారెడ్డికి హారతులిస్తున్న మహిళలు

కడప కార్పొరేషన్ : అవ్వా తాతలు, వికలాంగులు, వితంతువులకు 1వ తేదీన ఉదయం 5 గంటలకే పింఛన్ ఇంటి వద్దకే రావాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ గల్ఫ్ కన్వీనర్ బీహెచ్.ఇలియాస్ అన్నారు. కడప పార్లమెంట్ అభ్యర్థి వై.యస్. అవినాష్ రెడ్డి, కడప శాసనసభ అభ్యర్థి ఎస్.బి.అంజాద్‌బాషాకు మద్దతుగా స్థానిక 35వ డివిజన్‌లో ఎన్ఆర్ఐలు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో షంషీర్, షేక్ అన్వర్ భాష,షేక్ అన్సర్‌బాషా, బాబుబాయ్, గయాజ్, ఇలాహి, ఇనాయతుల్లా, సాదిక్, జావేద్, అన్వర్, ఫారూఖ్, జాఫర్ అలీ పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవాలి

కడప నగరంలోని 20, 8వ డివిజన్లలోని ఏపీహెచ్‌బీ కాలనీ, శంకరాపురంలో కడప ఎంపీ వైఎస్.అవినాష్ రెడ్డి సతీమణి వైఎస్.సమతారెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తూ జనరంజక పాలన అందిస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఎంపీగా వైఎస్.అవినాష్‌రెడ్డిని, కడప ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా డివిజన్లలో సమతారెడ్డికి స్థానిక ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమాల్లో శ్రీరంజన్‌రెడ్డి, లక్ష్మీదేవి, డివిజన్ ఇన్‌చార్జి ఏ.బాలక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న అందిస్తున్న పాలనకు మద్దతివ్వండి



వీరపునాయునిపల్లె : కొమ్మద్దిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న జనరంజక పాలనకు మద్దతివ్వాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని కొమ్మద్ది, సర్వరాజుపేట ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో ఆయన తన సోదరుడి కుమారుడు కృష్ణసాయిరెడ్డితో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి చేపట్టిన ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీరపునాయునిపల్లె మండలంలో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి చేశామన్నారు. 2019లో తెలుగుదేశం పార్టీని తరిమికొట్టడం జరిగిందని ప్రస్తుతం మళ్లీ టీడీపీని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబుకు, వారి నాయకులకు ప్రజల బాగోగులు పట్టవని ఎంతసేపు దోచుకోవడం దాచుకోవడం మాత్రమే వారికి తెలుసన్నారు. ప్రజల గురించి నిత్యం ఆలోచించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మహేంద్రారెడ్డి, గడ్డంవారిపల్లె సహకార సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, మండల పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, సర్పంచు తిరుపాలమ్మ, ఎంపీటీసీ రామాంజనేయులు, స్థానిక నాయకులు నాగిరెడ్డి, రామాంజనేయుల్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, రమణారెడ్డి, చిన్న హనుమంతు, శ్రీనివాసుల్‌రెడ్డి, గంగిరెడ్డి, బాలగుర్రయ్య పాల్గొన్నారు.

కమలాపురం : రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను అత్యధిక మెజార్టీతో సీఎం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె, అల్లుడు డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డులో వారు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి జగనన్న సంక్షేమ పథకాలు అందించారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్న ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సీఎం చేయాలన్నారు. అలాగే కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి, కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రవీంద్రనాథ్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

చెన్నూరు : స్థానిక అరుంధతినగర్, సుగాలి కాలనీ, ఎల్లమ్మ కాలనీలలో సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజారీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. రామనపల్లిలో టీటీడీ బోర్డు మెంబర్ మాసీమబాబు, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, ఉప సర్పంచ్ పుత్తా వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, గంగిశెట్టి, సుధాకర్, శంకర్, కిట్టు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, జి.ఎన్.భాస్కర్‌రెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, గణేష్‌రెడ్డి, సొంతం నారాయణరెడ్డి, గుమ్మల మధుసూదన్‌రెడ్డి, మెడికల్ రవిరెడ్డి, ఆర్ఎస్ఆర్, ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, ఆరవేటి శ్రీనివాసులు, ప్రదీప్‌రెడ్డి, రఘురాంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్నేహాలయంలో అల్పాహారం పంపిణీ



వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న అవోపా ప్రతినిధులు

కడప కల్చరల్ : కడప నగరం ప్రకాశ్ నగర్‌లోని స్నేహాలయ నిరాశ్రయుల ఆశ్రమంలో నగరానికి చెందిన ఓరుగంటి చంద్రగుప్తుడు, వసంతకుమారి దంపతులు బుధవారం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. కడప ఆర్యవైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) మహిళా విభాగ్ అధ్యక్షులు చప్పరపు నాగ పుష్పాంజలి, దశమందం వెంకట సుప్రియ, అవోపా జిల్లా అధ్యక్షులు మాలేపాటి వెంకట్రామ్, ఆకుల సత్యప్రసాద్, ముచ్చర్ల వెంకటసుబ్బయ్య, తదితరులు దాతలను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లల సమగ్ర అభివృద్ధే వేసవి శిక్షణ లక్ష్యం

జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ



మాట్లాడుతున్న డీఈఓ అనూరాధ

కడప కల్చరల్ : పిల్లల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలు వారి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ అన్నారు. కడప బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24వ తేదీ నుంచి మే 10 వ తేదీ వరకు నిర్వహించే ఉచిత శిక్షణను విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో నాగమునిరెడ్డి, రాజశేఖర్ రాహుల్, శివరామ్, షామీర్ భాష, వెంకట్రామరాజు, వెంకటేశ్వర్లు, సుందరయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.